01ATP07FF_01ATP07FF.qxd 07-11-2022 PM 10:53 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 08 నవంబర్ 2022 పేజీలు : 04

అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్ళకుండా చూడండి

-అధికారులు సమన్వయంతో పని చేయాలి

-శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

స్పందన అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బంసత్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా నవంబర్ 07, ప్రభాతవార్త ప్రతినిధి:

స్పందన ఫిర్యాదు దారుల అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్ళకుండా చూడాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సూచించారు. సోమవారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలపై విచ్చేసిన ప్రజల నుండి 219 అర్జీలను కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్, ఆర్‌డిఓ బాగ్యరేఖ వివిధ శాఖల అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, గ్రీవెన్స్ అర్జీలు రీ ఓపెన్ క్యాటరిగిలో రాకుండా నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులకు సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, ఆటోమెటిక్‌మిల్క్ కలెక్షన్ యూనిట్‌లు, బల్క్‌మిల్క్ కలెక్షన్ సెంటర్ యూనిట్, 90 రోజులలో ఇంటి పట్టాల పంపిణీ, ఇళ్ళ స్థలాల అంశాలు, కోర్టుకేసుల పరిష్కారం, ఇళ్ళ స్థలాల లబ్ధిదారులకు ఈకెవైసి, ఓటిఎస్ మ్యూటేషన్ నివేదిక కార్యకలాపాలలో మార్పులు, చేర్పులు, గడచిన నెలలో మ్యుటేషన్ ద్వారా తొలగింపుగల కారణాలపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఆయా మండలాల అధికారులతో చర్చించడం జరిగింది.

ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు త్వరితగతిన పూర్తి చేయండి

జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన రైతుభరోసా కేంద్రాలు, సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లీనిక్ తదితర వాటిని రానున్న నవంబర్ మాసానికి పూర్తి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహజంచాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలుకు కేంద్రంగా గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగులు, వాలంటీర్లు పని చేయాలని ఆదేశించారు. గ్రామ సచివాలయంలో 110 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని, వాటిని ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆదేశించారు. మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు సచివాలయాల పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, జగనన్న తోడు పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి గ్రామీణ అభివృద్ధి శాఖలో పని చేయుచున్న ఎపిఎం లబ్దిదారుల బ్యాంకు రుణాలు మంజూరు వేగవంతం చేయడంలో చురుకైన పాత్ర పోషించాలన్నారు. రుణాల మంజూరులో వెనుకబడిన బుక్కపట్నం, గోరంట్ల, ముదిగుబ్బ, మడకశిర, కదిరి, నల్లచెరువు, పుట్టపర్తి ఎంపిఎంలను హెచ్చరించారు. ఈ నెల 09వ తేదిన డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, గ్రామ, మండల నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయండి

పేదల సొంతింటి కల నెరవేర్చినప్పుడు వారి కళ్ళలో ఆనందం మనం చూపించిన ప్రేమ ఎంతో సంతృప్తి నిస్తాయని, ఇటువంటి బృహత్తర కార్యక్రమాలలో అలసత్వం వహించకుండా గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనేక మున్సిపాలిటీల్లో బిలో బేస్మెంట్ లెవల్‌లో ఉన్న వాటిని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, బేస్మెంట్ స్థాయిలో ఉన్న వాటిని రూఫ్ లెవల్‌కు, రూఫ్‌లెవన్‌లో ఉన్న వాటిని ఫినిషింగ్ స్థాయికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్దేశించిన లక్ష్యాలను సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌దే

సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, నవంబర్ 7 ప్రభాతవార్త

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దేశంలో దక్కుతోందని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. నగరంలోని 16వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం స్థానిక డివిజన్ కన్వీనర్ సుకేష్‌తో కలిసి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరించారు. ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. మూడేళ్ల పాలనలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 98 శాతంపైగా అమలు చేశారన్నారు. ఇంకా ఎన్నికలకు ఏడాదిన్నరపైగా గడువు ఉన్నప్పటికీ ఇంకా ఏమైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని కుటుంబాలు ఉన్నాయా, ఇంకా ఏమైనా స్థానికంగా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మమ్మల్ని ప్రజల వద్దకు పంపిస్తున్నారన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు అందకుంటే ఈ కార్యక్రమం ద్వారా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా స్థానికంగా ప్రజలు తీసుకొస్తున్న సమస్యలను పరిష్కరించేందుకై ప్రతి సచివాలయానికి రూ.20లక్షలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేస్తున్నారని, ఆ నిధులతో ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరుగుతోందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పారదర్శకంగా పాలనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. సచివాలయ సిబ్బంది వార్డు వాలెంటీర్లు కూడా అధికారులమనే భావన వీడి సేవా భావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, కార్పోరేటర్లు సైఫుల్లా బేగ్, సంపంగి రామాంజినేయులు, నాయకులు నాగార్జునరెడ్డి, రాజా, గంగాధర్, చెన్నారెడ్డి, సాధిక్, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

అనంత జిల్లా కలెక్టర్‌పై

జెసి ప్రభాకర్‌రెడ్డి దురుసు ప్రవర్తన

- కలెక్టర్ గన్‌మెన్‌ను తోసేసిన జెసి - కలెక్టర్ ఎదుటే.. పేపర్లు విసిరేత - సజ్జలదిన్నె భూ వివాదమే దీనికి కారణం

భూములకు సంబంధించిన పత్రాలను విసిరేస్తున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

గన్‌మెన్‌ను తోసేస్తున్న దృశ్యం, విలేకర్లతో మాట్లాడుతున్న జెసి

అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ టీడీపీ నేత మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి అనంతపురం జిల్లా కలెక్టర్‌పై దురుసుగా ప్రవర్తించారు. భూ వివాదంపై మీరు ఏం చేశారంటూ పేపర్లు చూపిస్తూ వాగ్వివాదానికి దిగారు. కలెక్టర్‌తో వాగ్వివాదానికి జెసి ప్రభాకర్‌రెడ్డి దిగిన సమయంలో కలెక్టర్ గన్‌మెన్ జెసి ప్రభాకర్‌రెడ్డిని అడ్డుకునేందుకు యత్నించారు. ఈ సమయంలో జెసి ప్రభాకర్‌రెడ్డి రెండు చేతులతో గన్‌మెన్‌ను తోసేశారు. ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన ఎక్కడో కాదు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామానికి చెందిన కోట్లాది రూపాయలు విలువ చేసే 7 ఎకరాల ప్రభుత్వ భూములకు సంబంధించి తాను ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1907 నుంచి అది ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉదని, అయితే ఎమ్మెల్యే చెప్పాడని ఆ భూములకు సంబంధించి అడ్డగోలుగా వ్యవహరించారని జెసి ఆక్రోశం వెల్లగక్కారు. తన వైఖరితో ఎప్పుడూ వార్తల్లో నిలిచే జెసి ప్రభాకర్‌రెడ్డి మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. సోమవారం అనంతపురంలోని కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమానికి స్వయంగా హాజరై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిపై ఫైర్ అయ్యారు. కలెక్టర్ అంటే పేదోళ్లకు న్యాయం చేయాలని స్పందన ఉండేదే న్యాయం చేసేందుకని, కలెక్టర్‌గా మీరు సరిగా స్పందించ లేదంటూ మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కలెక్టర్‌ను నిలదీశారు. కలెక్టర్ ఈ సందర్భంగా ఓకే ఓకే అనగా ఏంది ఓకే ఏమీ స్పందించడం లేదు, ఏమీ చర్యలు తీసుకోలేదంటూ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో కలెక్టర్ గన్‌మెన్ చొరవతో జెసి ప్రభాకర్‌రెడ్డిని అడ్డుకునేందుకు యత్నించగా గన్‌మెన్‌నే జెసి ప్రభాకర్‌రెడ్డి తోసివేయడం జరిగింది. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్‌రెడ్డి తాను తెచ్చిన సజ్జలదిన్నె భూములకు సంబంధించి వివరాలను కూడా కలెక్టర్‌కు చూపించేందుకు యత్నించారు. ఒకానొక సమయంలో జెసి ప్రభాకర్‌రెడ్డి తాను తెచ్చుకున్న పేపర్లను టేబుల్‌పైకి విసిరేసి వెళ్లిపోయారు. ఈ విషయంపై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తగిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని చెబుతూ అక్కడి నుంచి నిష్క్రమించారు. ఈ సందర్భంగా విలేకర్లతో జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ..2022 సంవత్సరం జనవరి 4వ తేదిన సజ్జల దిన్నెప్రభుత్వ భూములకు సంబంధించిపూర్తి వివరాలతో కలెక్టర్‌కు సమర్పించానన్నారు. ప్రభుత్వ భూములు దుర్వినియోగం చేస్తున్నారని, పూర్తి వివరాలతో అధికారులకు నివేదించినా తగిన చర్యలు తీసుకోలేదన్నారు. 1907 నుంచి అది ప్రభుత్వ భూమి అన్నట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. సజ్జల దిన్నె దగ్గర ఈ భూమి 7 ఎకరాలుందని అక్కడ ఎకరా 9 నుంచి 10 కోట్లునడుస్తోందని కోట్లాది రూపాయల భూమికి సంబంధించి దురాక్రమణకు సంబంధించి అధికారులు చర్యలు తీసుకోకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు అంటే ప్రజల్లో మంచి గౌరవం ఉందని , మీరు కూడా సరిగా స్పందించకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు.

కలెక్టర్ నాగలక్ష్మి స్పందన.. :

నా పనితీరుపై అభ్యంతరం ఉంటే.. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకోవచ్చని అయితే కలెక్టర్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమానికి వచ్చి గట్టిగా అరవడం తప్పు అని జిల్లా కలెక్టర్‌నాగలక్ష్మి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తీరును తప్పు బట్టారు. మున్సిపల్ చైర్మన్‌జెసి ప్రభాకర్‌రెడ్డి చేసిన రెండు ఫిర్యాదులు పరిశీలనలో ఉన్నాయని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. సజ్జల దిన్నె భూములు నిబంధనల మేరకు ఎన్ఓసి జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు. జెసి ప్రభాకర్‌రెడ్డిపై ఫిర్యాదు చేసే ఆలోచన లేదని ఆమె విలేకర్లకు వెల్లడించారు.

జిల్లా కలెక్టర్‌కు జె.సి.ప్రభాకర్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

- రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం-ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పట్ల మాజీ ఎమ్మెల్యే జె.సి.ప్రభాకర్‌రెడ్డి దురుసుగా ప్రవర్తించి, కలెక్టర్ వృత్తిని కూడా కించపరుస్తు అవమానకరంగా వ్యవహించిన తీరు తీవ్ర అభ్యంతకరమని.జె.సి.ప్రభాకర్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని రాష్ట్ర స్రీశిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పట్ల అనుచితంగా వ్యవహరించిన సంఘటనపై మంత్రి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జె.సి.ప్రభాకర్‌రెడ్డి తనకేమైనా సమస్యలుంటే స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లవచ్చని, అలా కాకుండా జిల్లా కలెక్టర్ స్థాయి మహిళా అధికారిని అనుచిత వ్యాఖ్యలతో ధూషించడాన్ని మహిళా మంత్రిగా తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి, అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలను గౌరవించడం మన సాంప్రదాయమన్నారు. ఇలాంటి సందర్భంలో మహిళా కలెక్టర్ పట్ల అనుచితంగా ప్రవర్తించడం దురదృష్టకరమని, జె.సి.ప్రభాకర్‌రెడ్డి వెంటనే జిల్లా కలెక్టర్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు.

పోలీసు పిల్లల అభివృద్ధికే..

ఉచిత ఫిజికల్ ట్రైనింగ్ కార్యక్రమం

మాట్లాడుతున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, నవంబర్ 7 ప్రభాతవార్త

అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల పోలీసుల పిల్లలు, హోంగార్డుల కోసం ఉచిత ఫిజికల్ ట్రైనింగ్ కార్యక్రమంను జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి సోమవారం ప్రారంభించారు. స్థానిక పోలీస్ పెరేడ్‌మైదానంలో 100 మీటర్స్ ట్రాక్‌పై జెండా ఊపి ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ.. ఏపి పోలీస్ నోటిఫికేషన్ త్వరలో రాబోతోంది. ఈ నేపథ్యంలోఉమ్మడి జిల్లాల పోలీసు పిల్లలు, హోంగార్డులకు శిక్షణ ఇవ్వాలని సంకల్పించి ఈ క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. 1600 మీటర్లు రన్నింగ్, 100 మీటర్లరన్, లాంగ్ జంప్, తదితర ఫిజికల్ ఈవెంట్స్‌పై ఉదయం, సాయంత్రం సుశిక్షితులైన సిబ్బందిచే తర్ఫీదునిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోలీస్ ఉద్యోగాలు పొందాలని సూచించారు.

పోలీసు వర్గాల్లో హర్షాతిరేకాలు :

స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలుపై డిజిటల్ లైబ్రేరీ కమ్ కోచింగ్ సెంటర్‌ను నిర్వహిస్తూ పదుల సంఖ్యలోనిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, గత విద్యా సంవత్సరంలో ఫెయిల్ అయిన 10వ తరగతి విద్యార్థుల కోసం ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించి దోహదపడిన జిల్లా ఎస్పీ తాజాగా పోలీసు పిల్లలు/హోంగార్డుల సంక్షేమం కోసం తర్ఫీదు ప్రారంభించడంతో పోలీసు వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలోజిల్లా స్పోర్ట్స్ అధికారి రమణ, అదనపు ఎస్పీలు జె.రామ్మోహనరావు, ఇ.నాగేంద్రుడు, హనుమంతు, డిసిఆర్‌బి సిఐ.విశ్వనాథచౌదరి, టెక్నికల్ ఎస్సై సుధాకర్‌యాదవ్, ఆర్ఎస్ఐలు రాజశేఖర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, ప్రదీప్ సింగ్, రమేష్‌నాయక్, బాలాజీ నాయక్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, పోలీసు పిల్లలు, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

కాశీవిశ్వేశ్వరాలయంలో దీపోత్సవం

దిపోత్సవం సందర్భంగా దీపాలను వెలిగిస్తున్న మహిళలు

అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని మొదటి రోడ్డులోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని మహిళలు పెద్ద ఎత్తున దిపోత్సవాన్ని నిర్వహించారు. దీంతో ఆలయం మొత్తం దీపకాంతులతో విరాజిల్లింది. మహిళలు భక్తి పారవశ్యంతో మునిగి పోయారు.

పలువురు దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు పంపిణీ

- కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన రాష్ట్ర దివ్యాంగ మరియు వయోవృద్ధుల సంక్షేమ కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్

ముంతాజ్‌పఠాన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే సమక్షంలో దివ్యాంగులకు ట్రైసైకిల్ అందిస్తున్న ఛైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్

పుట్టపర్తిరూరల్, నవంబర్ 07, ప్రభాతవార్త

వికలాంగుల సమస్యలపై క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చిన రాష్ట్ర దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ కార్పోరేషన్ ఛైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ మరియు జిల్లా భూగర్భ జల అధిరారి పి.రాజశేఖర్ రెడ్డిలు సోమవారం శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌ను సోమవారం కలెక్టర్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఛైర్‌పర్సన్ ముంతాజ్‌పఠానకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఆమె శ్రీసత్యసాయి జిల్లాలోని పలు మండలాలు, గ్రామాలను సందర్శించినట్లు తెలియజేశారు. అనంతరం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పలువురు వికలాంగులకు ఆమె చేతుల మీదుగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సమక్షంలో ట్రై సైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించారు.

అభివృద్ధికి పాటుపడుతాం.. ఎమ్మెల్యే వైవీఆర్

వేతనాలు చెల్లించటపై హర్షం వ్యక్తం చేసిన పారిశుద్ధ్య కార్మికులు - ఎమ్మెల్యే వైవీఆర్‌ను సన్మానించిన పారిశుద్ధ్య కార్మికులు

పామిడి, నవంబర్ 07 ప్రభాతవార్త

ప్రజాసమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి పాటుపడుతామని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. పామిడి నగరపంచాయతీ గ్రామ పంచాయతీగా రూపాంతరం చెందినప్పటి నుండి వేతనాలు అందకున్నప్పటికీ విధులను కొనసాగిస్తున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలను మంజూ రు చేయించటంలో ఎనలేని కృషి చేసిన గుంతకల్లు ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డిని సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. గత సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో అధిక పన్నులను చెల్లించలేమని అందువల్ల నగరపంచాయతీని గ్రామపంచాయతీగా మార్పు చేయించి పామిడి అభివృద్ధికి పాటుపడాలని ప్రజలు విన్నవించటంతో స్పందించిన వై.వెంకట్రామిరెడ్డి గెలిచిన తరువాత తప్పకుండా సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రభుత్వం, సంబందిత మంత్రుల వద్ద చర్చించి పామిడిని గ్రామపం చాయతీగా మార్పు చేస్తూ జిఓను విడుదల చేయించిన ఆయన డిడిఓ కోడ్‌తో నెలలు తరబడి వేతనాలు అందని పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలను మంజూరు చేయించటం శుభ పరిణామం. దాదాపు 10 నెలల వేతనాలు మంజూరు కావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలను చేసుకున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, పి.కొండాపురం సునీల్‌రెడ్డిలను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, ప్రజాసం క్షేమానికి కృషి చేస్తూనే అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతనందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎంపిడిఓ ప్రభాకర్, ఈఓఆర్‌డి శశికళ, పారిశుద్ధ్య, ఇంజనీ రింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

02ATP27_02ATP27.qxd 07-11-2022 PM 09:58 Page 1

ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై పరిశీలించిన ఎంపిపి

బెలుగుప్ప, నవంబర్ 7 ప్రభాతవార్త : మండల పరిధిలో శ్రీరంగపురం, గుండ్లపల్లి, నరసాపురం గ్రామాల్లో ఎమ్మెల్సీ ఓటరుపై గ్రామ సచివాలయాలను పరిశీలించి ఎన్ని ఓట్లు నమోదయ్యాయని, ఆ గ్రామ సచివాలయ ఉద్యోగస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. మండలంలో గ్రాడ్యుయేట్ 800 ఓట్లు నమోదు అయ్యాయని, విలేకర్లకు తెలియజేశారు. అందుకు ప్రతి రోజు 3 గంటల వరకు ఉంటుందని ఓటర్లు కూడా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనైనా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగపురం సర్పంచు మారుతిరెడ్డి, వైస్ ఎంపిపి వెంటరెడ్డి, నరసాపురం సర్పంచు నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

కన్నేపల్లి సచివాలయంను తనిఖీచేసిన ఎంపిడీఓ వెంకట్‌నాయుడు

రికార్డులు పరిశీలిస్తున్న ఎంపిడీఓ

బ్రహ్మసముద్రం నవంబర్ 07 ప్రభాతవార్త, : మండలంలోని కన్నేపల్లి గ్రామ సచివాలయంను ఎంపిడీఓ వెంకట్‌నాయుడు సోమవారం తనికిచేశారు సచివాలయంలోని ఉద్యోగుల హాజరును పరిశీలించారు అనంతరం సచివాలయ సిబ్బంది ప్రతిరోజు ఇన్‌టైంకు హాజరవ్వాలని సూచించారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమపలాలు అందించాలని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న సచివాలయం, అర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్‌లను పరిశీలిచి నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అనంతరం బొమ్మగానిపల్లిలో భవన నిర్మాణపనులను పరిశీలిచారు

బాల మేధావి ప్రత్యేకత ఏంటి

బాల మేధావి విద్యార్థులతో సర్పంచు, వైకాపా నాయకులు

డి.హిరేహాళ్ నవంబరు 7 ప్రభాతవార్త : మండలంలోని కల్యం గ్రామంలో నిర్వహిస్తున్న బాల మేధావి ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రత్యేకత ఏంటని సోమలాపురం సర్పంచు సుదర్శన్‌రెడ్డి ఆ పాఠశాలను సందర్శించారు. సోమవారం ఆయన వైకాపా మండల మైనారిటీ అధ్యక్షులు రహంతుల్లా, వైకాపా నాయకుడు అంజిరెడ్డి లతో కలసి బాల మేధావి పాఠశాలను సందర్శించారు. అందుకు కారణం లేకపోలేదు 12 కిలోమీటర్ల దూరాన ఉన్న సోమలాపురం గ్రామం నుండి విద్యాభ్యాసం కోసం 40 మంది బాల, బాలికలు బాల మేధావి ఇంగ్లీష్ మీడియం స్కూలుకు వెళ్ళడంతో వారు ఈ పాఠశాలను సందర్శించారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తోందని, విద్యభ్యాసంలో నాణ్యత ప్రమాణాలు, ఆలస్థలం, విద్యార్థుల కోసం యాజమాన్యం రూ. 20 లక్షలతో బోదనకు నూతనంగా నిర్మిస్తున్న అదనపు గదులను పరిశీలించారు. యాజమాన్యం విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన బస్సుల సౌకర్యం, అక్కడి వాతావరణ పరిస్థిలులు పరిశుభ్రత, నాణ్యమైన విద్యభ్యాసం, వాష్ రూములు లాంటివి పరిశీలించారు. గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఆ పాఠశాల విద్యార్థులు సాదించిన మొదటి, రెండవ శ్రేణి ర్యాంకుల వవిరాలు, ఆ పాఠశాల కర్సపాండెంటు వన్నూరుస్వామి, అక్కడి ఉపాధ్యా బృందంను విచారించి తెలుసుకుని సంతృప్తి చెంది వారితో కలసి పాఠశాలను క్షణ్ణంగా పరిశీలించారు.

ప్రతిభ విద్యార్థినిలకు అభినందన

విద్యార్థినిలను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

డి.హిరేహాళ్ నవంబరు 7 ప్రభాతవార్త : రాయదుర్గం నియోజకవర్గం స్థాయి ఎస్.జి.ఎఫ్ క్రీడల్లో అండర్-14 విభాగం ప్రతిభ కనపరచి విజయం సాధించిన డి.హిరేహాళ్ మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థినిలను ఆ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణస్వామి, ఉపాధ్యా బృందం అభినందించారు. సోమవారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ విద్యార్థినిల పేరెంట్స్ కమిటి అధ్యక్షులు సుశీల, కమిటి సభ్యులు వడ్డే మల్లయ్య ఆధ్వర్యంలో విద్యార్థినిల అభినందన కార్యక్రమం ఏర్పాటుచేశారు. విజేతులైన ఆరవ తరగతి విద్యార్థిని కె.ఐశ్వర్యతో పాటు తొమ్మిదవ తరగతి విద్యార్థినిలు పాల్గొని విజయం సాదించి తిరిగి జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్ యోగ పోటీలకు ఎంపిక కావడంతో ఆ విద్యార్థినిలకు ఈ అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల విద్యార్థినలతో పాటు ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది వైస్ ప్రిన్సిపాల్ మహాలక్ష్మి, డిప్యూటి వార్డెన్ సౌజన్య, పిఈటి అంజలి, శ్యామ్, శంకర్, వాణశ్రీ, లక్ష్మి, సౌమ్య, శోభ, వీణ, గౌరి పాల్గొన్నారు.

మల్లేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు

మల్లేశ్వరస్వామి దేవాలయంలో పూజలందుకుంటున్న మల్లేశ్వరస్వామి

కళ్యాణదుర్గం- ప్రభాతవార్త : నియోజకవర్గ పరిధిలోని చారిత్రాత్మక ప్రాధాన్యత ఉన్న కంబదూరు శ్రీ మల్లేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం అలయంలో వెలసిన శ్రీ మల్లేశ్వర స్వామి శివలింగానికి వివిధ పష్పాలతో శోభాయమనాంగా అలంకరించి ప్రత్యేకంగా అభిషేకాలు, అలంకరణలు చేసారు. పురాతల దేవాలయంలో వెలసిన శ్రీ మల్లేశ్వరస్వామి శివలింగాన్ని దర్శించుకునేందుకు వివిధ గ్రామాల నుండి కూడా భక్తులు రావడం విశేషం. ఈ సందర్భంగా భక్తులకు అలయ నిర్వాహకులు తీర్థ,ప్రసాద వినియోగం చేసారు.

రేపు క్రీడాపోటీలకు ఎంపిక

హిందూపురం, నవంబర్ 7 ప్రభాతవార్త

జిల్లా క్రీడ ప్రాదికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంజిఎం మైదానంలో పలు క్రీడలకు సంబంధించి క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడలకు ఎంపిక నిర్వహిస్తున్నామని ఇందులో 17 సంవత్సరాలు నిండిన హిందూపురం ప్రాంతానికి చెందిన యువతీయువకులు ఆధార్‌కార్డుతో ఎంపికకు హాజరు కావాలని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు జిల్లా స్థాయి, రాయలసీమ జోన్‌లో జరిగే క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభ చాటుకునేందుకు మంచి అవకాశమని పూర్తి వివరాలకు జిల్లా ప్రాదికార సంస్థ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి 9121106834, కో ఆర్డినేటర్ రామాంజినేయులు 8919199017కు సంప్రదించాలని పేర్కొన్నారు.

మంగళవారం ఆంజినేయస్వామి ఆలయం మూసివేత

బొమ్మనహాళ్, నవంబర్ 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ వ్యాసరాయ ప్రతిష్ట ఆంజినేయస్వామి దేవాలయం మంగళవారం రాహుగ్రస్తు చంద్రగ్రహనం సందర్భంగా స్వామివారికి మంగళ హారతి అయిన తర్వాత ఉదయం 8.30 గంటలకు మూసివేయడం జరుగుతుందని, తిరిగి బుధవారం ఉదయం 5.30గంటలకు దేవాలయం శుద్ధి, స్వామివారికి పంచామృతాభిషేకం, అలంకరణ అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుందని ఈఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆలయ ప్రధాన అర్చకులు వైద్యం అనిల్‌కుమార్‌స ఆ్వమి, అన్నదాన కమిటీ చైర్మన్ ఆంజినేయులు, సర్పంచు పరమేశ్వర, ఆలయ సిబ్బంది ఓబన్న, మాజీ ధర్మకర్తలు వన్నూరుస్వామి, శాంతయ్య, భజన మండలి వారు పాల్గొన్నారు.

విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు ఎంతో అవసరం-ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

-జగనన్న క్రీడాసంబరాలు ప్రారంభం-కళ్యాణదుర్గం కబడ్డీ జట్టు ఎంపిక

జగనన్న క్రీడాసంబరాల సమావేశంలో ప్రసంగిస్తున్న జూ॥కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

కళ్యాణదుర్గం- ప్రభాతవార్త : విద్యార్థులు దేహదారుడ్యాన్ని,వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకునేందుకు క్రీడలు కూడా ఎంతో అవసరమని, క్రీడల ద్వారా గెలుపే లక్ష్యంగా ప్రత్యర్థి జట్టును పోటీ తత్వంతో ఎదుర్కొనడమే కాకుండా ఏకాగ్రతకూడా అలవడుతుందని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. జగనన్న క్రీడా సంబరాల సందర్భంగా అంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ అదేశాల మేరకు సోమవారం పట్టణంలోని కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జగనన్న క్రీడా సంబరాల కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కో-అర్డినేటర్ కిరణ్‌చౌదరి, ముఖ్యఅతిథిలుగా వైకాపా నాయకులు, కౌన్సిలర్ భర్త సుధీర్,పిడిలు లక్ష్మినరసింహులు, రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కో-అర్డినేటర్ మాట్లాడుతూ జగనన్న క్రీడా సంబరాల సందర్భంగా కబడ్డీ,వాలీబాల్,క్రికెట్ క్రీడల్లో ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. సుధీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యతనిస్తూ జగనన్న క్రీడా సంబరాలు నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గవ్యాప్తంగా హాజరైన 50 మంది క్రీడాకారులకు కబడ్డీ క్రీడలో పోటీలు నిర్వహించి, ప్రతిభకనబరచిన నియోజకవర్గ జట్టును సెలెక్టర్లుగా వ్యవహరించిన పిడిలు కిరణ్‌చౌదరి, అశ్వర్థనారాయణ, ఇబ్రహీం, మద్దిలేటిలు ఎంపిక చేసారు. ఎంపికైన జట్టులో బాబ్జీ, వసంతకుమార్, జంబయ్య, రమేష్, వంశీ, సంపత్‌లు(బ్రహ్మసముద్రం) శివకుమార్, పునీత్ (కళ్యాణదుర్గం) సాయితరుణ్, తేజతరుణ్, కిశోర్‌కుమార్ (కంబదూరు) సతీష్ (కుందుర్చి)లతోపాటు స్టాండ్‌బైగాబాలాజీ, గణేష్(కళ్యాణదుర్గం) కృష్ణమూర్తి (బ్రహ్మసముద్రం) లను ఎంపిక చేసినట్లు తెలిపారు. బాలికలు ఈ క్రీడాపోటీల ఎంపిక కోసం బాలికాక్రీడాకారులు హాజరుకాకపోవడం గమనార్హం.

ఎంపికైన నియోజకవర్గ కబడ్డీ జట్టు

శ్రీ శృంగేరి శంకరమఠంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు

కళ్యాణదుర్గం- ప్రభాతవార్త : పట్టణంలోని కోటవీధిలో శ్రీ శృంగేరి శంకరమఠంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం శ్రీ చంద్రమౌళీశ్వరస్వామికి విశేష పంచామృత రుద్రాభిషేకం,ప్రత్యేక అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చంద్రమౌళీశ్వరస్వామిని దర్శించుకునేందుకు భకు్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేసారు.

పొలాలను పరిశీలించిన డిఆర్‌సి, డిడిఎ మద్దిలేటి

పత్తిపంటను పరిశీలిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, నవంబర్ 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉద్దేహాళ్, ఉంతకల్లు, బొమ్మనహాళ్, గ్రామ రెవెన్యూలోని పంట పొలాల్లో గల పత్తి, మిరప, వరి, పంటలను సోమవారం డిఆర్‌సి, డిడిఎ మద్దిలేటి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వరి పంటలో అగ్గి తెగులు గుర్తించామని అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజన్ 0.75 గ్రాములు లేదా ప్రొపికోనజోల్ 1గ్రాము లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని, అలాగే పత్తి పంటలో బోల్రోట్ వ్యాధి సోకిందని వ్యాధి నివారణకు బటాక్‌తోపాటు కసుగోమైసిన్ 2మి.లీ, లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని, మిరప పంటలో నల్ల తామర పురుగుల కోసం నీలి రంగు జిగురు అట్టలను ఎకరాకు 25 నుంచి 30 పెట్టుకోవాలని సూచించారు. ఆర్‌బికె సిబ్బంది అందుబాటులో ఉంటారని, ప్రతి రైతు పంటను కాపాడుకోవాలంటే ఆర్‌బికె సిబ్బంది సలహాలు, సూచనలను తీసుకుని పంటలను కాపాడుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ అధికారి శ్రీనివాసులు, ప్రవీణ్, ఏఓ బాషా, ఆర్‌బికె సిబ్బంది అవినాష్, కీర్తన, వీరాంజినేయులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జన్‌ధన్ యోజన ఖాతాలు

పాసుపుస్తకాలను విద్యార్థులకు అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త : ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన (అకౌంట్ ఓపెనింగ్) లో భాగంగా కళ్యాణదుర్గం యస్‌బిఐ టి-సర్కిల్ బ్రాంచ్ మేనేజర్ సి.ప్రకాష్, ఎఫ్ఐసి మేనేజర్ నాగలింగాచారి ఆధ్వర్యంలో శెట్టూరు జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మైనర్ అకౌంట్లు ఓపెన్ చేసి విద్యార్థులకు పాస్‌బుక్ పంపిణీ చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు లాలూ స్వామి ఆంగ్ల ఉపాధ్యాయుడు గోవిందు రాజులు చేతుల మీదుగా పాస్‌బుక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పే పాయింట్ జిల్లా మేనేజర్ సుగేపల్లి విజయ్ కిషోర్, బోయ నాగరాజు పాల్గొన్నారు.

మరువ వద్ద శుభ్రత పనులు

హిందూపురం టౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త

శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

చౌడేశ్వరికాలనీ సమీపంలోని కొట్నూరు చెరువు మరువ వద్ద పాచిపట్టి వాహనదారులకు ఇబ్బందులు కలుగుతుండడంతో మున్సిపల్‌కమీషనర్ వెంకటేశ్వరరావు స్పందించి మరువ వద్ద పారిశుద్ధ్య సిబ్బందిచేత శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మరువ వద్ద రైలింగ్ ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులకు ఇప్పటికే లేఖ వ్రాశామని వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలికంగా శుభ్రత పనులు చేపట్టామన్నారు.

పాఠశాలకు వెళ్లేందుక దారి చూపండి

తహశీల్దార్ కార్యాలయం ముందునిరసన తెలుపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

పరిగి, నవంబర్ 7 ప్రభాతవార్త : మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు పిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు దారి చూపాలని సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికిచెందిన విద్యార్థులు పాఠశాలకువెళ్లే మార్గంలో ప్రహరీగోడ ఏర్పాటు చేయడంతో 20 రోజులుగా పాఠశాలకు వెళ్లలేదని ఇదే విషయంపై ఇప్పటికే మండల స్థాయి అధికారులకు పలుమార్లు సమస్య తెలిపినా పరిష్కారం ఊపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు వెళ్లక విద్యార్థులకు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్ సౌజన్యలక్ష్మి గ్రామాన్ని సందర్శించి సమస్య పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామని హామి ఇవ్వడంతో నిరసన విరమించారు.

వాల్మీకులు, వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చరాదు

- తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేసిన బంజారా నాయకులు

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గోరంట్ల, నవంబర్ 7 ప్రభాతవార్త : వాల్మీకులు, వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం విడుదల చేసిన 52వ జిఒను రద్దు చేయాలని బంజారా నాయకులు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రంగనాయకులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మండల బంజారా నాయకులు మాట్లాడుతూ వాల్మీకులు, వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చడం కోసం 52 జిఒను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. వెంటనే ఈ 52 జిఒను రద్దు చేసి ఎస్‌టి జాబితాలో చేర్చకుండా చూడాలని గత ప్రభుత్వం కూడా వడ్డెర్లను, వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని చూసిందని మా బంజారానాయకులు సుప్రీంకోర్టులో వేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కోర్టులో వున్న జిఒను తిరిగి తెరపైకి తెచ్చి మా బంజారా బతుకుల మీద కొట్టకూడదని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో మండల బంజారా నాయకులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి కలెక్టర్ చొరవ తీసుకోవాలి

-మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ

మున్సిపల్‌చైర్‌పర్సన్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, నవంబర్ 7 ప్రభాతవార్త : గుత్తి మున్సిపాలిటీలో నెల కొన్న తాగునీటి సమస్య పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చొరవ తీసుకుని తగు చర్యలు తసుకోవాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూరబీ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె మాట్లాడుతూ సత్యసాయి తాగునీటి ప్రాజెక్ట్ ద్వారా మున్సిపాలిటీకి నిత్యం 25 లక్షల లీటర్ల మేర నీరు సరఫరా కావాల్సి వుండగా అరకొరగానే సరఫరా అవుతోందన్నారు. ఈ నేపథ్యంలో గత పది రోజులుగా సత్యసాయి ప్రాజెక్ట్ కార్మికులు సమ్మెలోకి వెళ్లడంతో నీటి సరఫరా స్తంభించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురొ్కంటున్నారన్నారు. ఈ వ్యవహారంపై ఇదివరకే ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఎస్ఇ దృష్టికి తీసుకెళ్లారన్నారు. ట్రస్ట్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కలెక్టర్ స్పందించి ఈ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినూత్న నిరసన

వినతిపత్రం అందచేస్తున్న సిఐటియు నాయకులు

చిలమత్తూరు, నవంబర్ 7 ప్రభాతవార్త : స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కార్మికులు ఖాళీ ప్లేట్లతో వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియునాయకులుప్రవీణ్‌కుమార్, లక్ష్మీనారాయణ, రామచంద్రలు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్మికులతో నిత్యం పని చేయించుకుంటూ వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఒక్కో పంచాయతీలో అల్పంగా 6 నెలల నుండి అత్యధికంగా 18 నెలల నుండి చెల్లించని పరిస్థితి నెలకొందన్నారు. నెలల తరబడి వేతనాలు చెల్లించకపోతే వారి కటుంబాలు ఎలా నడుస్తాయని, దీపావళి, దసరా వంటి పండుగలుకూడా చేసుకోలేని దుస్థితిఏర్పడిందన్నారు. మరోవైపు కార్యదర్శులకు వేతనాలు అడిగితే ఇష్టం వుంటే చేయండి లేకుంటే వదిలేయండి అంటూ కనీస గౌరవం లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అలాగే కనీసం గ్రామాల శుభ్రతకు అవసరమైన పనిముట్లు, గ్లౌజ్‌లు, నూనె, సబ్బులు కూడా ఇవ్వకపోతే పనులు ఎలా చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం నాగరాజు, ఎంపిడిఓ రామ్‌కుమార్, ఇఓఆర్‌డి సుభాషిణికి వినతిపత్రాలు అందచేశారు. అధికారులు స్పందిస్తూ 15 రోజుల్లో పెండింగ్ వేతనాలు చెల్లిస్తామని హామి ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు నారాయణప్ప, ఆదినారాయణ, నరసింహ, తిప్పమ్మ, నంజమ్మ, ఆదేమ్మ, నరసమ్మ, పాల్గొన్నారు.

పాముల బెడద నివారించాలి

గుత్తి, నవంబర్ 7 ప్రభాతవార్త : పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థాన సమీపంలో వున్న పాఠశాల ప్రహరీ వద్ద పాముల సంచారం అధికం కావడంతో తమ ప్రాణాలకు ముప్పువాటిల్లిందని ఆ ప్రాంత వాసులు సోమవారం స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ మహబూబ్‌బాష, మున్సిపల్ కమీషనర్ నరసారెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రహరీ సమీపంలో ముళ్లపొదలు, చెట్లు ఎక్కువగా వున్నాయని విషపురుగులు, పాములు అధకంగా సంచరిస్తున్నాయన్నారు. ఈ మేరకు అధికారులు స్పందించి ఆ ప్రాంతంలోని ముళ్లపొదలను తొలగించి పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, షెక్షావలి, కుమార్, హరిబాబు, పాల్గొన్నారు.

కసాపురంలో జ్వాలా తోరణ ఉత్సవము

జ్వాలా తోరణ ఉత్సవ దృశ్యాలు

గుంతకల్లు, నవంబర్ 7 ప్రభాతవార్త

కార్తీక శుద్ధ చతుర్ది / ఉపరి కార్తీక సోమవారం సందర్భంగా కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో సాయంత్రం శ్రీసీతారామచంద్రస్వామి వార్ల జ్వాలా తోరణ ఉత్సవము నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు,అర్చకులు, ఆలయ ఈఓ,అధికారులు ధర్మకర్తల మండలి చైర్మన్ ,సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌డే వినతి పత్రాలకే పరిమితమా..?

-యస్‌సిలకు జరుగుతున్న అన్యాయం కాగితాలకు పరిమితమా ?

-గత్యంతరం లేని పరిస్థితి వల్ల కలెక్టరును ఆశ్ర యించడం

జిల్లా కాంగ్రెస్ యస్‌సి సెల్ అధ్యక్షులు వైహెచ్ రామాంజినేయులు

తహిశిల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

కుందుర్చి, నవంబర్, 7, ప్రభాతవార్తః మండల పరిధిలోని గ్రామాలలో యర్రగుంట నిజవళ్ళి యన్ వెంకటంపల్లి వడ్డేపాళ్యం తెనగల్లు గ్రామాల లోయస్‌సిలకు బిసిలకు స్థల వివాదాలు తీవ్ర మవతున్నందున గ్రామాలలో కక్షలు పెరిగి పోలీస్ స్టేషన్ అ శ్రయించవలసి వుంటుందని రెవెన్యూతప్పిదాలకు పోలీసులు భాద్యులా,?జిల్లా కాంగ్రెస్ యస్‌సి సెల్ అధ్యక్షులు వైహెచ్ రామాంజినేయులు అవేదన వ్యక్తపరుస్తూ వున్నారు తెనగల్లులో పొలలాకు వెళ్ళడా నికి సం,కాలంగాదారిలేక అపీసు చుట్టూతిరిగినా ప్రయోజనం శూన్యమని యస్‌సిలు అవేదన చెందుతున్నారు వీటికి పరిష్కార మార్గంలేదా ? కోర్టుల చుట్టూ తిరగాలా విర్‌ఓలు అర్‌ఐలు పొలాలు చూసి చుట్టూ ముట్టూ రెతులతోరిపోర్టు తయారు చేసుకొని రండి ఏంత మొరపెట్టుకొన్న ప్రయోజనం లేదు అంటున్నారు యస్‌వెంకటంపల్లిలో పరియావరణ పరిరక్షణ కోసం సోమేశ్‌కమార్ ఐఏయస్ కలెక్టర్గగా వున్న ప్పుడు చింతనశ్చింత ప్రోగ్రాంలో చింత చెట్లు నాటడం జరిగిందని ప్రస్తుతం యస్‌సిలకు స్మశానవాటిక తీవ్రతరంగా మారిందని తాహిశిల్దార్ షాబుద్దీన్ జెడ్పిటిసి బి రాధాస్వామికి వినతి పత్రం యివ్వడం జరిగింది కొద్ది రోజుల క్రితం స్థల వివాదంలో పోలీసుస్టేషన్‌లో గ్రామస్తులు యస్‌సిలు ఇరువురు కంప్లెయింట్సు యిచ్చుకున్నా ప్రత్యేక స్థలం చూపుతాము అనడంతో పరిష్కారం దొరికింది ప్రయోజనం లేకపోడంతో సమస్య జటిలంగా మారుతుండంతో వైహెచ్ రామాంజినేయులు యస్‌సిలను సంఘటిత పరిచి కలెక్టర్ ఆపీసు ఎదుట దర్నాకు సిద్ధపరుస్తూ వున్నారు

మండల సర్పంచుల కమిటీ ఎన్నిక

సర్పంచుల నూతన కమిటీ

లేపాక్షి, నవంబర్ 7 ప్రభాతవార్త : మండల సర్పంచుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం మండల పరిషత్ సభ భవనంలో సమావేశం ఏర్పాటు చేసి కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా సర్పంచుల మండల కమిటీ అధ్యక్షులుగా పులమతి సర్పంచు అశ్వర్థప్ప, ఉపాధ్యక్షులుగా శిరివరం సర్పంచు నేత్రావతి, జనరల్ సెక్రటరీగా కొండూరు సర్పంచు సిద్ధార్థలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం వైద్యశిబిరానికి అనూహ్య స్పందన

వైద్యశిబిరానికి హాజరైన వారు

లేపాక్షి, నవంబర్ 7 ప్రభాతవార్త : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన మేరకు లేపాక్షి మండలం సిరివరం గ్రామంలో నిర్వహించిన ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ ఆరోగ్య మొబైల్‌వైద్యశిబిరం ఏర్పాటు చేశారన్న విషయం తెలుసుకున్న స్థానిక ప్రజలతో పాటు చ

ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగులనుమోసం చేసిన కొత్తపల్లి గోవింద్‌రెడ్డిపై చర్యలు తీసుకోండి
- బాధితులు ఎవరైనా ఉంటే ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంని సంప్రదించండి
- ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎస్కేయూ శాఖ నేతలు

ఎస్కేయూ, నవంబర్ 7 ప్రభాతవార్త

స్థానిక శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎస్కేయూ ప్రధాన కార్యదర్శి వీరు యాదవ్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో ఉద్యోగాలు, ప్రభుత్వ పనులు ఇప్పిస్తానని దొంగ మాటలతో దాదాపు కోట్లాది రూపాయలు అవినీతి చేసిన ప్రస్తుత ఎస్కేయూ ఐసి (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్) కొత్తపల్లి గోవిందరెడ్డి ఎస్/ఆఫ్ రామకృష్ణరెడ్డి ఇతనిది అనంతపురంజిల్లా ఓడిసి మండలం కాటంరెడ్డిపల్లి, కొన్ని సంవత్సరాలుగా శ్రీకృష్ణదేవాలయ విశ్వవిద్యాలయంలో ఉద్యోగాలు ఇప్పిస్తాను, కళాశాలకు పర్మిషను ఇప్పిస్తాను సర్వశిక్ష అభియాన్, హెల్త్ డిపార్ట్‌మెంట్, ఎపిపిఎస్‌సీ జాబ్స్, పిఎంజివై స్మార్ట్ మీటర్స్, హెల్త్ కార్డు తదితర పనులు ఇప్పిస్తానని చెప్పి ఎంతో మంది బాధితులతో ప్రభుత్వ పెద్దలు పేర్లు వాళ్లు వీళ్లు అందరూ నాకు తెలుసు, సీఎంఓ వారు అంత నా చేతిలో ఉన్నాను అని బాధితులను నమ్మించి కోట్లాది రూపాయలు తీసుకుని, ఫోన్ స్విచ్చాఫ్ చేసుకుని తప్పించుకుని తిరుగుతున్నాడు అని సోషల్ మీడియాలో వార్త పత్రికలలో హల్‌ఛల్ చేస్తున్నాయి. బాధితులు ఎవరైనా ఉంటే మాకు తెలియజేయండి, ఇతనికి, ఇతనికి సహకరించిన వారిని సైతం త్వరలో అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాలతో సహా బాధి తులను కలుపుకుని ఫిర్యాదు చేస్తామన్నారు. అలాగే న్యాయ పోరాటం కూడా బాది తుల తరుపున పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్సిటీ అధికారులు దీనిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తరిమెల గిరి, పవనీష్, రిషి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎస్కేయూ శాఖ నేతలు

వరద బాధితులను వెంటనే ఆదుకోవాలి : సీపీఎం నాయకులు డిమాండ్

అనంతపురం అర్బన్, నవంబర్ 7 ప్రభాతవార్త

వరద బాధితులను వెంటనే ఆదుకోవాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం వారు ముంపునకు గురైన యువజన కాలనీ, హనుమాన్‌కాలనీ, ఆరవ రోడ్డు, 5వ రోడ్డు, రంగస్వామి నగర్‌లోని ముత్యాలమ్మగుడి దాకా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. నెల క్రితం అనంతపురంలో గతంలో ఎప్పు డూ లేని విధంగా వరదరావడం నడిమి వంక చుట్టూ ఉన్నటువంటి కాలనీలలో ఉన్నటువంటి ప్రజలు ఆర్థికంగా నష్టపోవడం ప్రభుత్వం ఏ మాత్రం సహాయం చేయకపోవడంతో సోమవారం పాదయాత్ర ద్వారా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను పాదయాత్ర బృందానికి ఏకరువు పెట్టడం జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన రెండు వేల రూపాయలు ఇంత వరకు కూడా బాధితులకు అందలేదని ఈ వరదల్లో కూడా కొందరు నాయకులు పార్టీలను, కులాలను చూడడం అన్యాయమని ప్రజలు తెలిపారు. నడిమివంక పూడికలు తీయాలని నడిమి వంక మీద ఉన్నటువంటి బ్రిడ్జిల ఎత్తు పెంచాలని సిపిఎం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ముస్కిన్, వెంకటనారాయణ, నగర నాయకులు ప్రకాష్, వలీ, వెంకటేష్, ప్రసాద్, బాలకృష్ణ, మసూద్, చికెన్ నారాయణస్వామి, ఎన్టీఆర్ శీనా, శివ, సాంబ, వెంకటేష్, రాజు, రామాంజి, గఫూర్, వన్నూ రప్ప, నారాయణమ్మ, లక్ష్మిదేవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర నిర్వహిస్తున్న సీపీఎం నేతలు

వరద బాధితులతో మాట్లాడుతున్న దృశ్యం

దేశానికి పాంచి ఉన్న బిజెపి ముప్పు
- అగ్నికణంలా ఎగిసిపడి దహించి వేద్దాం రండి

అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి దేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, చిన్నాభిన్నం చేసి, అంతరాలు సృష్టించి దేశాన్ని అస్థితరతపరిచే అతి భయంకరమైన చర్యలు పూనుకుందని, ఎదురు తిరిగితే దేశ ద్రోహులు, అభ్యుదయ తీవ్ర వాదులు అని ముద్రవేసి, వారిపై నల్ల చట్టాలను ఉపయోగించి అణచివేయడం, లేకుంటే లొంగ దీసుకోవడం, లొంగకపోతే భౌతికంగా కడతేర్చడం లాంటిచర్యలు సర్వసా ధారణంగా చేస్తున్నారని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షు లు కె.వి.రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాత వార్తతో సోమవారం మాట్లాడుతూ.. దేశంలోగల మైనార్టీ మతాల హక్కులను కాల రాసే అది భయంకర మత గణన పేరు మీదుగా విడదీయడం, వారికి భారత రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక చట్టాలపై, హక్కులపై, దాడి చేయడం, స్వేచ లేకుండా చేసి వారిని బలవంతంగా హిందువులుగా మార్చాలనే దుష్ట పన్నాగం, ఈ చర్యలు బిజెపి అధికారంలోకి రాక మునుపే గుజరాత్ అల్లర్ల లో ప్రపంచ మంతా చూసిందన్నారు. అంతర్జాతీయంగా దేశం తలెత్తు కోలేకుండా పోయిందన్నారు. వీరికి భయం లేదు, భక్తిలేదు, ప్రేమ లేదు, శ్రమ జీవుల ఆర్థనాదాలు కాబట్టవు, కేవలం రాచరిక పాలనే వీరి ధ్యేయం. ఇలాంటి భావాజాలం భారతదేశానికి అతతి భయంకరమన్నారు.

జిల్లా ముస్లిం ఐక్య వేదిక అధికార ప్రతినిధిగా జెయం బాషా నియామకం

అనంతపురం అర్బన్, నవంబర్ 7 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ముస్లిం ఐక్య వేదిక అధికార ప్రతినిధిగా అనంతపురం పట్టణానికి చెందిన టిడిపి మైనార్టీ నగర అధ్యక్షులు గా పనిచేస్తున్న జెయం.బాషాను ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి డా.జాకీర్ హుస్సేన్ ఆదేశాల మేరకు నియ మిస్తున్నట్లు అనంతపురం జిల్లా ముస్లిం ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు జబిన్, జిల్లా కార్యదర్శి షేక్ నిజాం ఉత్త ర్వులు జారీ చేశారు. నా మీద నమ్మకంతో పదవికి ఎంపిక చేఇసన రాష్ట్ర అధికార ప్రతినిధి డా.ఎన్.జాకీర్ హుస్సేన్, జిల్లా అధ్యక్షులు జబిన్, కార్యదర్శి షేక్ నిజాంకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా ముస్లిం మైనార్టీ సమస్లయ పరి ష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానని, మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నగరానికి చెందిన మైనార్టీనేత జెఎం బాషా తెలుగు దేశం పార్టీలో టిడిపి మైనార్టీ నగర అధ్యక్షులుగా క్రియా శీలక ంగా పనిచేస్తున్నారు. తెలుగు దేశం పార్టీ కార్యక్రమాల్లో ఎన్నికల్లో చురుగ్గా పనిచేస్తూ మంచి గుర్తింపు పొందుతున్నారని పలువురు మైనార్టీ నేతలు టిడిపి నాయకులు పేర్కొన్నారు. మైనార్టీ నాయకులు టిడిపి నాయ కులు, కార్య కర్తలు అభిమానులు పలువురు అభినందించారు.

జెయం బాషా

సమగ్ర శిక్షలోని అన్ని పోస్టులను నోటిఫికేషన్‌లో చూపించాలి
- విద్యాశాఖ కమిషనర్‌కు ఎస్సీ, ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓ సంఘం వినతి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి సోమవారం మెయిల్ ద్వారా రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్‌కు వినతిపత్రాన్ని పంపించి కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురంజిల్లా సమగ్ర శిక్షలో ఖాళీగా ఉన్న 14 పోస్టులకు నోటిఫికేషణ్‌నుజారీ చేయడం జరిగిందన్నారు. అయితే తమ జిల్లా నోటిఫికేషన్‌ను తామే నిర్వహజుంచుకుంటామని శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి ఉన్నత అధికారులకు తెలియజేయడంతో ఆ ఉమ్మడి నోటిఫికేషన్ అదే రోజు రద్దు చేసి ఆ మరుసటి రోజు అనంతపురం జిల్లా సమగ్ర శిక్షకు సంబంధించిన నాలుగు పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి ప్లానింగ్ కోఆర్డినేటర్ పోస్ట్ మినహా మిగిలిన 9 ఖాళీ పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఈ నెల 5వ తేది విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నోటిఫికేషన్‌లో ఆ ప్లానింగ్ కోఆర్డినేటర్ పోస్టును చూపించి భర్తీ ప్రక్రియను నిబంధలన ప్రకారం విజ్ఞప్తి చేశారు. అదే విధంగా శ్రీ సత్యసాయి జిల్లాలో జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్షలో నిబంధనలకు విరుద్ధంగా జరిగినటువంటి డిప్యూటేషన్‌లను వెంటనే రద్దు చేయాలని కోరారు.

గొర్రెల మందపై కుక్కుల దాడి - 25 గొర్రె పిల్లల మృతి

పామిడి, నవంబర్ 07 ప్రభాతవార్త

గొర్రెల మందపై కుక్కలు దాడి చేయటంతో 25 గొర్రె పిల్లలు మృతి చెందిన సంఘటన మండల పరిదిలోని ఎద్దులపల్లిలో సోమవారం చోటుచేసు కుంది. సంఘటనకు సంబందించి బాదితుడు బోయ మారెన్న తెలిపిన వివరాలివున్నాయి. అప్పు చేసి గొర్రెలను తెచ్చుకుని గ్రామానికి సమీపంలో దాదాపు 80 గొర్రెలతో గొర్రెల మందలను ఏర్పరుచుకు న్నానని ఈక్రమంలో మందపై కుక్కలు దాడి చేయటం ద్వార 25 గొర్రె పిల్లలు మృతి చెందటం నన్ను ఆర్థికంగా నష్టాల్లోకి నెట్టేసినట్లైందని కన్నీటి పర్యంతం చెందారు. రెండేళ్ళ నుండి ఎలాంటి ఆదాయం లేదని మరో 10 రోజుల్లో వీటిని మార్కెట్లో విక్రయించాలని అనుకున్న సమయంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవటం నన్నెంతగానో కృంగదీస్తోందని గొర్రె పిల్లలు మృత్యువాత పడటం కారణంగా రూ.1.20 లక్షల నష్టం వాటిల్లినట్లు వాపోయాడు. గొర్రెల మందపై కుక్కలు దాడి చేయటం దురదుష్టకరమైన సంఘటన అని వెంటనే సంబందిత అధికారులు పరిశీలించి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపడుతూ బాదితుడు బోయ మారెన్నను ఆదుకోవాలని తెలుగుదేశంపార్టీ మాజీ ఎంపీటీసీ సభ్యులు జయకుమార్ కోరుతున్నారు.

మృతిచెందిన గొర్రె పిల్లల వద్ద బాదితుడు బోయ మారెన్న

విద్యాదీవెన, వసతి దీవెన అమలు పర్చడంలో భాగస్వాములైన వారికి జిఓ 18పై అవగాహన

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చే వారంలో జగనన్న విద్యాదీవెన పథకం కింద 4వ విడత మంజూరు చేయవలసి నటువంటి కళాశాలల ఫీజును మంజూరు చేయుటకు నిర్ణయించినట్లు సాంఘీక సంక్షేమ శాఖ సంచాలకులు కె.హర్షవర్ధన్ జూమ్ కాన్ఫరెన్స్‌లో తెలి పారు. కావున, ఇందుకు సంబంధించి కళాశాల ప్రిన్సిపాల్స్ విద్యార్థుల హాల్ టికెట్స్ వివరాలు పొదుపరచుట, గడిచిన విద్యా సంవత్సరంలో అభ్యసించిన కోర్సు వార్షిక పరీక్షల ఫలితాలు యూనివర్సిటీ అధికారులు సమర్పించుట, 3వ విడత లబ్ధి పొందిన విద్యార్థులు ఈకెవైసి సమర్పించుట అనివ్యారం అని వెల్లడించారు. కావున ఆయా పరిధి కార్యాలయాల్లో వర్క్‌షాపు నిర్వహిం చబడున ని తెలియజేశారు. ఈ అవగాహన సదస్సుకు తప్పకుండా హాజరు కావాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, సాధికారత అధికారి వై.విశ్వమో హన్‌రెడ్డి తెలిపారు.

డిస్ట్రిక్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ 29వ సర్వసభ్య సమావేశం

మాట్లాడుతున్న పాస్టర్

కార్యక్రమానికి హాజరైన పాస్టర్స్

అనంతపురం అర్బన్, నవంబర్ 7 ప్రభాతవార్త

అనంతపురం డిస్ట్రిక్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ 29వ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం హోసన్నా హోలీగాడ్ చర్చ్‌లో జిల్లా అధ్యక్షులు రెవరెడ్డివారి నెహెమ్యా నాగరాజు, సభాధ్యక్షులుగా పాస్టర్, మల్లేష్ ప్రార్థలతో నిర్వహించారు. దైవ సేవకులు పాటలు పాడి దేవున్ని స్తుతించారు. ఆరాధన జరిపించి, ముఖ్య ప్రసంగీకులు అపోస్తలుడు యం.చంద్రప్రకాష్, లివింగ్ గాడ్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ప్రసంగించారు. అహరోను ఆత్మకు రూ.15 వేలు పాస్టర్ జేమ్ పాసల్ నాయక్ కళ్యాణదుర్గం రూ.15వేలు చర్చి నిర్మాణం కొరకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ వైసీపీ బాబు గుత్తి, బ్రదర్ ఆనంద్ గుంతకల్లు గౌరవ సలహాదారులుగా ఎన్నుకోబడ్డారు. ఉపాధ్యక్షులు రెవ పి.మార్ క్, కార్యదర్శి రెవ జి ఆర్ ఆనంద్, జాయింట్ కార్యదర్శి రెవ వి మనష్టే, సభ్యులు పాస్టర్, ఎం.రూఫస్, రెవ, కె.జీవన్‌బాబు, పాస్టర్ సయ్యద్‌వలి, రెవరెండ్, అనిష్ జాషువా పాల్గొన్నారు. రెవ పి.మార్క్ ప్రార్థ న యం.చంద్రప్రకాష్ ఆశీర్వాదంతో కార్యక్రమం ముగించబడింది.

పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 9న ప్రాంగణ నియామకాలు

అనంతపురం, నవంబర్ 7 ప్రభతవార్త బ్యూరో

స్థానిక రుద్రంపేట అనంతపురం పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 9వ తేదిన ఇండివిలేజ్ టెక్ సొల్యూషన్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించబడును. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు మాట్లాడుతూ.. 2020, 2021, 2022 సంవత్సరా లలో ఏదైనా డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు ఇండివిలేజ్ టెక్ సొల్యూ షన్స్ సంస్థ ఆధ్వర్యంలో డేటా ప్రాసెసింగ్ అనలిస్ట్ ఉద్యోగాల కొరకు ప్రాం గణ నియామకాలు నిర్వహిస్నున్నామని, ఎంపికైన అభ్యర్థులను అనం తపు రంలోనే ఉద్యోగులుగా నియమిస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు 9వ తేది ఉదయం 9 గంటలకు పివికెకె ఇంజినీరింగ్ కళాశాలకు తమ సర్టిఫికెట్స్ జిరా క్స్, రెజూమ్‌తో హాజరు కావాలని ప్రాంగణ నియామక అధికారి డా.భా నుకి రణ్ తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కళాశాల చైర్మన్ పల్లె కిషోర్, కోశాధికారి పల్లె సింధూర, యజ మాన్య ప్రతి నిధి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు సూచించారు.

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ఆత్మకూరు నవంబర్ 7 ప్రభాతవార్త

రాప్తాడు నియోజవర్గ ఎంఎల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆద్వర్యంలో మం డల కేంద్రంలోని జూనియర్ కాలేజ్‌లో 9వ తేదిన ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్యశిబరం ఏర్పాటు చేస్తున్నట్లు మండల కో ఆర్డినేటర్ బాలపోతన్న తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు వారి సహకారం తో ఆత్మకూరులో బుధవారం ఉచిత కంటి వైద్య శిబరం ఎర్పాటు చేస్తున్నా మన్నారు. కంటిలో శుక్లములు ఉన్నవారికి కంటి పరీక్షలు, ఆపరేషన్లు పేద వారికి పూర్తిగా ఉచితమన్నారు. కంటి నిపుణుల సలహాలతో ,కళ్ళలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడును. శిబిరముకు వచ్చు వారు స్నానంచేసి, శుభ్రమై న బట్టలు ధరించి, మాస్క్ తప్పనిసరిగా ధరించి రావలెనన్నారు, కంటి పరీ క్ష లు, ఆపరేషన్లు అవసరమగు వారు ఫోన్ నెంబరు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జి రాక్స్ కాపీలు, పాస్‌ఫోటోలు తప్పకుండా తీసుకొని రావలెను తెలియజేశారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగ ం చేసుకోవాలని పేర్కొన్నారు.

ఎంపి అందించే రూ.10 లక్షలు ఖర్చు చేయడానికి అనుమతులు కావాలి
- బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి

అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని ఆదర్శ నగర్‌లో బెస్త సేవా సంఘం నాయకత్వంలో నిర్మించిన, కమ్యునిటీ హాల్‌కి ప్రహరీగోడ, పెళ్లికూతురు, పెళ్లి కొడుకు గదులు నిర్మాణం కొరకు అనంతపురం ఎంపి తలారి రంగయ్య మం జూరు చేస్తున్న రూ.10 లక్షలు ఖర్చు చేయడానికి అనుమతి ఇవ్వాలని ము న్సిపల్ కమిషనర్, మేయర్‌లను సోమవారం స్పందన కార్యక్రమంలో ఆ సం ఘం నేతలు కోరారు. ఈ సందర్భంగా నగర మేయర్ వసీం మాట్లాడు తూ.. కమిషనర్‌తో చర్చించి, వెంటనే అనుమతి మంజూరు చేస్తామని, హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ కె.వి.రమణ, నాయకత్వంఓల జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు చంద్రబాబు, జిల్లా కార్యదర్శి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాసులు, రాజేశ్వరి, బాలన్న, రామాంజినేయులు, రామకృష్ణ, చెరుకు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 9న రాప్తాడులో క్రీడలు ఎంపిక
- క్రీడా కారులు సద్వినియోగం చేసుకోండి - రాప్తాడు ఎమ్మెల్యే

రాప్తాడు, నవంబర్ 7 ప్రభాతవార్త)

రాప్తాడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న క్రీడా సంబరాలు ఈనెల 9న నిర్వహిస్తున్నట్లు రాప్తాడు మండలం అభివృద్ధి అధికారి జె. సాల్మన్, మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున, ప్రధానోపాధ్యాయులు బి. నరసింహులు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో నివసిస్తున్న 17 సంవత్సరాలు పైబడిన పురుషులు, మహిళలు వాలీబాల్, కబడ్డీ క్రీడా ఎంపిక లో పాల్గొనవచ్చునన్నారు. అలాగే 17 సంవత్సరాలు పైబడిన పురుషులు క్రికెట్ ఎంపిలో పాల్గొన వచ్చునన్నారు. ఈనెల 9న రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ఎంపిక నిర్వహిస్తారని. అలాగే 10వ తేదీ ఆర్డిటి క్రీడా మైదానంలో క్రికెట్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ ఎన్ కేశవ మూర్తి తెలియజేశారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు జగనన్న స్పోర్ట్స్ క్లబ్ నందు తమ పేర్లు నమోదు చేసు కోవాలని సూచించారు. వివరాల కోసం సెల్ నెంబర్ 8099404427 నెంబర్‌కు సం ప్ర దించాలన్నారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

కలెక్టర్‌పై జెసి ప్రభాకర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి
జెసి ప్రభాకర్‌రెడ్డి కలెక్టర్‌కు క్షమాపణలు చెప్పాలి - రాష్ట్ర,జిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘం డియాండ్

అనంతపురం రూరల్,నవంబర్07ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని రాష్ట్ర, జిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘం సచివాలయ ఉద్యోగుల సంఘం నేతలు నరసింహారెడ్డి, అశోక్‌బాబు, ముత్యాలరెడ్డి, రామాంజినేయులు, హిదాయతుల్లా, మహేశ్వ రరెడ్డి, శ్రీనివాసరెడ్డి, భారతి సర్దార్‌వలి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసే క్రమంలో సక్రమంగా పని చేస్తున్నందుకు కలెక్టర్ పనికిరాని వారు అయ్యారా అదేవిధంగా ఒక మహిళా కలెక్టర్‌గా ఉనందుకు మీకు బాధగా ఉందా జెసి ప్రభాకర్‌రెడ్డి అన్ని వారు ప్రశ్నించారు. కార్యనిర్వహన వ్యవస్థలో భాగంగా కలెక్టర్ న్యాయ వ్యవస్థ ,ప్రభుత్వ ఉత్తర్వులను పాటిస్తున్నందుకు పనికిరా నివారు య్యమన్నారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయడం మీకు బాధగా ఉందా అని వారు ప్రశ్నించారు. కలెక్టర్ తీరు బాగాలే కపోతే సి ఎంకో, చీఫ్ సెక్రటరీకో ఫిర్యాదు చేయాలి కాని ఇలా స్పందనలో నోరు పారేసుకోవడం సరికాదన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క నాయకుల, ప్రజల సమస్యలు వింటు స్పందించు వాటీ పరిష్కరానికి కలెక్టర్ కృషి చేస్తున్న ఒక మహిళా కలెక్టర్‌ను జెసి ఈ విధంగా మాట్లాడడం శోచనియమన్నారు. జిలాలో పరిపాలన అంత కలెక్టర్ ఆధ్వర్యంలోనే జరుగుతుందని జిల్లా మేజిస్ట్రేట్ అయినటువంటి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగిందని ఆయన చేసినటువంటి వ్యాఖ్యలను వెంటనే వెనకకు తీసుకోని కలెక్టర్‌కు క్షమపన చేపాలన్నారు. జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మిని పనికిరా వనడం దారుణమన్నారు. మీరు మీడియా ముందు భేషరతుగా కలెక్టర్‌కు క్షమాపణలు చెప్పాలి లేకపోతే మీపైన తీవ్ర పరిణా మాలు ఉంటాయన్నారు.

శ్రీశ్రీవీర దేవుని స్వామి భూమిని అక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోండి
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొనకోండ్ల రాజేష్

అనంతపురం రూరల్, నవంబర్ 07 ప్రభాతవార్త:

కురబల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీ వీరదేవుని పేరు మీద ఉన్న భూమిని పూజారులుగా పనిచేస్తున్న కొంతమంది అక్రమించుకోవడం జరిగిందని స్వామి భూమిని అక్రమించుకున్న వారి చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ఉనాధ్యక్షులు కొనకోండ్ల రాజేష్, కురబ కులస్థులు కూడేరు తహశీల్దార్‌కు స్పందనలో ఫిర్యాధులు చేశారు. ఈ సందర్భంగా కొనకోండ్ల రాజేష్ మాట్లా డుతూ కూడేరు మండలం తిమ్మాపురం గ్రామ పొలం సర్వే నెంబర్ 246 లోని 29 ఎకరాల భూమిని మా పూర్వీకులు కురబల ఆదాధ్యదైవమైన శ్రీశ్రీ వీర దేవుని పేరు మీద ఇవ్వడం జరిగిందని భూ సర్వ హక్కులు దేవాల యానికి, గుడికట్టు కాపరలకు చెందే విధంగా ప్రభుత్వం గతంలో రైతు వారి పట్టా ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటీ నుంచి పూజారులుగా పనిచేస్తు న్న కొంత మంది ఆ భూమిని సాగుచేస్తూ స్వామి వారికి కైంకర్యాలు చేస్తుండే వారని కాని ఆ పూజారులు ఆ భూమిని ఎలాగైన కాజేయాలనే ఉద్దే శంతో అన్నదమ్ములైన ఆరుగురు బాగ పరిష్కారాలు చేసుకుని ఒక్కొక్కరి పేరు మీద ఐదు ఎకరాలు అక్రమంగా ఆన్‌లైన్‌లో ఎక్కించుకుని భ్యాంకులో రుఫాలు పొందడం జరిగిందన్నారు. ఈ విషయంను కలెక్టర్ దృష్టికి తీసుకపొయి వారి పేరు మీద ఉన్న భూమిని కలెక్టర్ ఉత్తర్వులు మేరకు దేని పేరు మీద ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. కాని పూజారులు హైకోర్టును ఆశ్రయించి కలెక్టర్ ఉత్తర్వుల మీ ద స్టే తీసుకరావడానికి ప్రయత్నలు చేయడంతో వాటీ హై కోర్టు తోసిపుచ్చాడం జరిగిందన్నారు. హైకోర్టులో కేసు నడుస్తున్న పూజారులు ఏ హక్కు లేకపోయినా భూమిలోకి పోయి సాగు చేయాలని ప్రయత్నం చేస్తుండడంతో గుడి కమిటీ వారు తహశీ ల్దార్‌కు ఫిర్యాధులు చేయడంతో తహశీల్దార్ ఆ భూమిలోకి ఎవరు వెళ్లకూడదని తిమ్మాపురం గ్రామంలో చాటీంపును వేయించిన పూజారులు మాత్రం పదేపదే వారికి ఏ ఆధారులు లేకపోయినా భూమిలోకి వెళ్లడం కవ్వింపు చర్యలకు పాల్పడడం జరుగుతుందని కావున అన్నీ ఆధారాలు ఉన్న గుడి కమిటీ వారు స్వామి భూమి సాగు చేసుకొనే విధంగా పోలీస్ ప్రోటెక్షన్ కల్పించి పూజారుల నుంచి ఎటువంటీ ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తహ శీలార్ కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు కమ్మే రామాంజినేయులు, పొబ్బాల ఈశ్వరయ్య, అక్కులప్ప, మలోవులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతి పత్రం అంద జేస్తున్న కొనకోండ్ల రాజేష్,గుడి కమిటీ సభ్యులు

స్పందనకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారానికి కృషి - అనంత తహశీల్దార్ శ్రీధరమూర్తి
- స్పందన కార్యక్రమానికి కొన్నిశాఖల అధికారులు మాత్రమే హజరు

అనంతపురం రూరల్,నవంబర్07ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాధులు స్వీకరించి వాటి పరిష్కరానికి కృషి చేయడం జరుగుతుందని తహశీల్దార్ శ్రీధరమూర్తి పేర

04ATP07_04ATP07.qxd 07-11-2022 PM 11:03 Page 1

పేదల పక్షపాతి జగనన్న

- శింగనమలలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం - గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే

శింగనమల, నవంబర్ 7 ప్రభాతవార్త

పేదల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అన్ని దిగ్విజయంగా అమలు చేస్తున్నారని, జగనన్న పేదల పక్షపా తి అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పాల్గొని ప్రజలను కలిసి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆరాతీశారు. ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న నవరత్నాలు ఆ కుటుంబానికి ఎలా అందుతున్నాయి, వాటి వల్ల వారి కుటుంబానికి జరిగిన మేలును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠవా లల్లో సాగుతున్న విద్యా బోధనపై ఆరాతీశారు. ఫీజు రీయెంబర్స్‌మెంట్ అందుతుందా లేదా అని అడిగారు. తమ పిల్లలను ఉన్నత చదువులను చదివించి వారికి మంచి భవిష్యత్తును అందిస్తున్న జగనన్న మళ్లీ సీఎం కావాలని వారు ఆకాంక్షించారు. తాను ఎన్నికలకు ముందు శింగనమలలో పర్యటించినప్పుడు ప్రజలు నీటి సమస్య గురించి వివరించారని, రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత శింగన మల మండల కేంద్రంలో తాగు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపామ న్నారు. ఈ కార్యక్ర మంలో సింగిల్ విండో అధ్య క్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పట్నం నగేష్, ఎంపిడిఓ నిర్మలాకుమారి, పంచాయితీ కా ర్యదర్శి రామాంజినేయు లు, విఆర్ఓ తాతయ్య, శింగన మల గ్రామ సర్పంచు నాగమునెమ్మ, 2 ఎంపిటిసి విజయ, వైస్ ఎంపిపి విజయ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

- పెనుకొండలో గడపగడపకు మన ప్రభుత్వం - పాల్గొన్న ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణ

పెనుకొండ, నవంబర్ 7 ప్రభాతవార్త

.ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. పెనుకొండ నగర పంచాయితీ పరిధిలోని 17 వ వార్డులో సోమవారం ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి పథకం అర్హులైన లబ్దిదారులకు అందజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుట్టూరు శ్రీఱాములు, ఎంపిపి గీత రామ్మోహన్‌రెడ్డి, పెనుకొండ నగర పంచాయితీ చైర్మన్ ఉమర్‌ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, నాయకులు జయశంకర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ నాగులూరు బాబు, పట్టణ కన్వీనర్ వాల్మీకి నరసింహులు, కౌన్సిలర్లు రామాంజినేయులు, బాబు, రఘునాథరెడ్డి, శ్రీరాములు, క్రిష్టప్ప, ఫరీద్, భాస్కర్ నాయక్, తహశీల్దారు స్వర్ణలత, ఎంపిడిఓ శివశంకరప్ప, నగర పంచాయితీ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్, అధికారులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే

ఇదే కదా రాజన్న రాజ్యం అంటే - పుష్కలంగా వర్షాలు.. రైతుల కళ్లలో ఆనందం

- గంగపూజ చేసిన ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, నవంబర్ 7 ప్రభాతవార్త)

40 ఏళ్లుగా నిండని రాప్తాడు మండలం చెర్లోపల్లి చెరువు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వచ్చిన తరువాత ఈరోజు మరువ పారడంతో రైతులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చెర్లోపల్లి చెరువులో గంగ పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు 280 ఎక రాలు మనకు ఉన్న పెద్ద చెరువు ఇది. ఇలాంటి చెరువు నిండి మరువ పారు తోందంటే వానలు పుష్కలంగా ఉన్నాయని, రైతులు ఆనందంగా చెబు తున్నారన్నారు. ఇదే కదా రాజన్న రాజ్యం అంటున్నారు. ప్రతి చెరువు కూ నీళ్లొస్తున్నాయి. ప్రతి కాలువో నీళ్లు పారుతున్నాయి. ప్రతి రైతు కళ్లలో ఆనందం కనిపిస్తోంది. జగనన్న రాజ్యంతో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికి అందుతున్నాయి. ఎక్కడా కూడా చిన్న పొరబాటు లేకుండా తారతమ్య బేధం లేకుండా మంచి జరుగుతోంది పేరురులో డ్యాంలో పుష్కలంగా నీళ్లున్నాయి. 40 నెలల జగనన్న ప్రభుత్వ పాలనలో 30 నెల లు పాటు పీఏబిఆర్ కూడి కాలువ హంద్రీనీవా కాలువలు ప్రవహించాయి. ఇదే విధంగా భగవంతుడు మళ్లీ మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చేయాలి. రైతులు సుబిక్షంగా ఉండాలి. రాప్తాడు నియోజక వర్గంలో పార్టీ లకు అతీతంగా రైతులంతా ప్రశాంతంగా ఉన్నారు. ఎక్కడా గోడవలు లేవు. రైతులు, రైతు కూలీలకు పుష్కలంగా పనులు ఉన్నాయి. ఇలాగా ఉండాలని ప్రజలు రైతులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు ఎంపిపిలు, జెడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు ఎంపిటిసిలు, సర్పంచు లు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగపూజ చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోపాల్గొన్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

గుడిబండ, నవంబర్ 7 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని కొంకల్లు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటున్నామని తెలిపారు. అలాగే స్థానికులు ఆయనకు గ్రామ సమస్యలను సిసి రోడ్లు, విద్యుత్ దీపాలు, గ్రామానికి బస్సు సౌకర్యం వంటి అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఆయన స్పందిస్తూ త్వరలోనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి గ్రామానికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి, ఎంపిపి రాధమ్మ, జడ్పిటిసి భూతరాజు, స్థానిక సర్పంచు కవిత, యంజారేగౌడ్, రంగస్వామి, లక్ష్మీనారాయణ, వైస్ సర్పంచు సోమశేఖర్, ఎంపిడి ఓ రామారావు, తహశీల్దారు మహబూబ్ పీరా, ఎంపిటిసి లు రత్నమ్మ, రామచంద్ర, సుశీల, సురేష్, వైస్ సర్పం చు సోమశేఖర్, ఫీల్డ్ అసిస్టెం ట్ ఈరన్న, వైకాపా నాయ కులు శివకుమార్, రమేష్, మ హాలింగప్ప, మండలంలోని పలువురు సర్పంచులు ఎంపిటిసిలు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు - చీఫ్ విజిలెన్స్ కమిషన్ వారి ఆదేశాల మేరకు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు చీఫ్ విజిలెన్స్ కమిషన్ వారి ఆదేశాల మేరకు అక్టోబర్ 31 నుంచి నవంబర్ 6వ తేది వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించబడ్డాయి. అందులో భాగంగా అనంత పురం రీజనల్ ఆఫీస్ ఆంధ్ర, ప్రగతి గ్రామీణ బ్యాంకు వారు ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా దిశా డిఎస్‌పి ఎ.శ్రీనివాసులు మాట్లాడుతూ.. భావి భారత పౌరులైన మీరు అవినీతిని అంతమొందించటులో ముందు ండాలని తెలిపారు. రీజనల్ మేనేజర్ టి.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. అనేక విధాలుగా ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని మోసపరులు అవినీతిపరులు ప్రజలను సులభంగా మోసం చేస్తున్నారని మీరు వారి ఉచ్చులో పడరాదని మీ తల్లిదండ్రులలో కూడా మీరు అవగాహన కల్పించాలని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ పిఎల్ఎన్‌రెడ్డి ప్రెసిడెంట్ పివి రమణారెడ్డి సెక్రెటరీ డాక్టర్ కె.నిర్మలమ్మ హాజరయ్యారు. కరప్షన్ ఫ్రీ ఇండియా ఫర్ ద డెవలప్‌మెంట్ ఆఫ్ ద నేషన్ అనే అంశం మీద నెంబర్ 3 తేదీన క్విజ్ఎలక్యూషన్ ఎస్సే రైటింగ్‌లను కళాశాలలో నిర్వహించడం జరిగింది. పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి అనంతపురం రీజనల్ ఆఫీసర్స్ సీనియర్స్ మేనేజర్స్ తేజస్ మునాఫ్ జూడోస్ అనంతపురం మేనేజర్ కృష్ణమూర్తి సిబ్బంది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు

శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, వైకాపా సిఇసి సభ్యుడు

బుక్కపట్నం, నవంబర్ 07, ప్రభాతవార్త

బుక్కపట్నం మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో కార్తీక మాసంలో కార్తీక సోమవారంను పురస్కరించుకొని గ్రామంలో వెలసిన వివిధ ఆలయాలలో పూజలు నిర్వహించి అనంతరం పురాతన శివాలయంలో ప్రత్యేకంగా అలంకరించబడిన మహాశివలింగంకు పురోహితులు అభిషేకం, దీపోత్సవం కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ పి.నాగమణి, కేశప్పల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పుట్టపర్తి శాసన సభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వైకాపా సిఇసి సభ్యుడు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి బాణా సంచా పేలుస్తూ, డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శివాలయం నందు పురాతన మహాశివలింగానికి అర్చకులు దీపోత్సవం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామం వెలుపలో ఒక మామిడి తోటలో ఉన్న ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వ హించి అక్కడ కొబ్బరి కాయలు కొట్టి పూజాది కార్య క్రమాలు నిర్వహిం చారు. అనంతరం పురోహి తులు వారికి తీర్థప్రసాదాలు అంది ంచారు. ఈ కార్యక్ర కమంలో బుక్క పట్నం ఎంపిపి శ్రీధర్ రెడ్డి, జిడ్పిటిసి శ్రీలత-గోవర్ధన్ రెడ్డి, ఎస్‌విఐటి విద్యా సంస్థల డైరెక్టర్ చక్రపాణి, కుండ్ల కిష్టయ్య, డీలర్ రఘురామయ్య, కన్వీనర్ సుధాకర్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైఎస్ఆర్‌సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం ఏబీసీడబ్ల్యూవోగా మస్తాన్ - ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం ఏబీసీడబ్ల్యూవోగా మస్తాన్‌ను నియామించారు. గతంలో అక్కడ పనిచేస్తున్న ఏబీసీడబ్ల్యూవో యం.నరసయ్యను డోన్‌కు బదిలీ చేశారు. అప్పటి నుంచి కళ్యాణదుర్గం ఏఎస్‌డబ్ల్యూవో నరసింహరావు ఇన్ చార్జ్ ఏబీసీడబ్ల్యూవో కొనసాగుతున్నారు. ఆయన స్థానంలో ప్రస్తుతం మైనార్టీ కార్పొరేషన్ ఈడీగా పనిచేస్తున్న మస్తాన్‌కు ఏబీసీడబ్ల్యూవో (ఎఫ్ఏసీ) బాధ్య తలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులను బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి సోమవారం సాయంత్రం ఏబీసీడబ్ల్యూవోకు అందజేసింది. బాగా పనిచేసి బీసీ వేల్ఫేర్‌కు మంచి పేరు తీసుకురావాలని డీడీ సూచించింది. ఈ సందర్భంగా నూతన ఏబీసీడబ్ల్యూవో మాట్లాడుతూ...తనకు వార్డెన్‌గా 28 ఏళ్లు సర్వీసు ఉందని, ఇంకా ఆరేళ్లు సర్వీసు ఉందన్నారు. బీసీ సంక్షేమ శాఖకు మంచి పేరు తీసుకు వచ్చేలా విధులు నిర్వర్తిస్తానని తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో జాయిన్ అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఏబీసీడ బ్ల్యూవోకు పలువురు ఏబీసీడబ్ల్యూవోలు, ఏఎస్‌డబ్ల్యూవోలు, ఎస్టీ, ఎస్టీ, బీసీ హాస్టల్ వార్డెన్లు, వేల్ఫేర్ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

మస్తాన్‌కి ఉత్తర్వులను అందజేస్తున్న డీడీ ఖుష్బూ కొఠారి

పరిశ్రమల ఏర్పాటుకు జిల్లాలో అనుకూల వాతావరణంపై విస్తృత ప్రచారం చేయండి

- పిఎంఈజిపి రుణాలను సకాలంలో గ్రౌండింగ్ చేయాలి

శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 07, ప్రభాతవార్త ప్రతినిధి:

సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు జిల్లాలో అనుకూల వాతావరణం ఉన్న విషయాన్ని విస్తృత ప్రచారం కల్పించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి ఉపాది కార్యక్రమం ం(పిఎంఈజిపి) రుణాలను సకాలంలో గ్రౌండింగ్ చేయాలని, ఎంఎస్ఎఈల ఏర్పాటుకు మండల స్థాయిలో జరిగే సమావేశాలలో పరిశ్రమల ప్రాధాన్యతలపై అవగామణ కల్పించి, పరిశ్రమల శాఖ ఎపిఐఐసి బ్యాంకర్లు తదితర సంబంధిత అధికారులతో అన్నారు. పిఎంఈజిపి ద్రకింద ఎపికెవిఐబి మరియు కెవిఐసిలనుసమీక్షిస్తూ లక్ష్య సాధనలో పురోగతి మెరుగుపడాలని, రాబోయే బ్యాంకర్ల సమావేశం నందు ఎల్‌డిఎం వాటికి అనుబంధ బ్యాంకులు లోన్లు ఇచ్చేలా సత్వరమే గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవడానికి చర్చ జగరడం జరుగుతుందన్నారు. జిల్లాలో పరిశ్రమల ప్రమాదాల నివారణకు కమిటీ చర్యలు చేపట్టిందని, తరచూ తప్పనిసరిగా సంబందిత అధికారులు సేఫ్టీ మేజర్మెంట్‌పై అవగాహన కల్పించి అమలు చేసేలా చూడాలన్నారు. పరిశ్రమల అనుమతులలో పెండింగ్ అంశాలను సత్వరమే పరిష్క రించాన్నారు. ఎస్టి, ఎస్సి వర్గాల ప్రజలకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను గుర్తించి వారిని అభివృద్ధి పరచాల్సిన బా ధ్యత అధికారులపై ఉంద న్నారు. ఈ పథకాల క్రింద ఎస్సి, ఎస్టి మహిళ పారిశ్రామిక వేత్తల తయారీ పరిశ్రమలకు రూ.50 లక్షలు, సేవా రంగంలో పరిశ్రమల ఏర్పా టుకు రూ.20 లక్షల వరకు రుణ సహకరాం ఉంటుందని కలెక్టర్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం చాంద్‌బాషా, నాబా ర్డు ప్రతినిధి ఉషచరణ్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ కె.మురళీమోహన్, డిక్కీ ప్రతినిధి కె.వెంకటరమణ, తిలక్, హరికుమార్, కమిటీ మెంబర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

హాజరైన సంబంధిత అధికారలు, పారిశ్రామిక వేత్తలు

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఈఓ

కదిరి, నవంబర్ 7, ప్రభాతవార్త : కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డిని సోమవారం పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఈఓ రామాంజినేయులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్తగా ఈఓగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎమ్మెల్యేను కలసి పాలపాటి ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యేను దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, యరదోడ్డి గంగమ్మ టెంపుల్ చైర్మెన్ లక్ష్మినరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ఈఓ

దళితులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం

- టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజశేఖర్

కదిరి టౌన్, నవంబర్ 7, ప్రభాతవార్త : అధికార పార్టీ ప్రభుత్వం టిడిపికి చెందిన దళిత నాయకులపై దాడులు చేస్తూ అక్రమంగా అరెస్ట్ చేయడం ఏ మాత్రం సమంజసంగా లేదని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజశేఖర్ బాబు పేర్కొన్నారు. స్థానిక కందికుంట నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి చేస్తున్న అవినీతి అక్రమాలపై గళం విప్పి ఎండగట్టిన టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథను అర్ధరాత్రి సమయంలో పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రస్తుత అధికార పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను టిడిపి నేతలు ఎవరైనా ప్రశ్నిస్తే వారిపైన దాడులతో పాటు అక్రమంగా అరెస్ట్ చేసి ఉక్కుపాదం మోపడం పరిపాటిగా మారిందని ధ్వజమెత్తారు. ఈ అరెస్ట్‌ను తాము తీవ్రంగా పరిగణిస్తూ వచ్చే ఎన్నికల్లో దళితులు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ నాయకులు మద్దిగాళ్ల ప్రకాష్, వెంకటరమణ, గంగాద్రి, లక్ష్మన్న, చిన్నప్పలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సీసెల్ అధికార ప్రతినిధి

ప్రజల ఆశీర్వాదం తమకు శ్రీరామరక్ష

- గపడగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి

యాడికి, నవంబర్ 7 ప్రభాతవార్త

ప్రజలు స్పందించి తమ సమ స్యలను తెలియచేయడమే కాకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న నవరత్నాలు పథకాలతో పాటు ఇతర పథకాలతో కూడా లబ్ది పొందుతున్నట్లు లబ్దిదారులే స్వయంగా తమకు తెలియచేస్తున్నార ని వారి ఆశీర్వాదమే తమకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. సోమవారం మండలం లోని గుడిపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో పాల్గొని అనంతరం విలేకరులతో పై విధంగా తెలియచేశారు. ఈ కార్యక్ర మంలో సర్పంచు దండు సావిత్రి, మాజీ ఎంపిటిసి చలమారెడ్డి, వెంక టరా మిరెడ్డి, వాసు, కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, మాజీ జెడ్‌పి టిసి వెంకటరామిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, కాసా చంద్ర మోహన్, రామాం జులరెడ్డి, చందన వెంకటరామిరెడ్డి, శివ, జగదీష్, పిసివి నాయుడు, తలారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

యాడికి,

నవంబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని గుడిపాడు గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ నిధులు లక్షలు వెచ్చించి నిర్మిం చిన రైతు భరోసా కేంద్రాన్ని ఉద్దేశి ంచి ఈ కేంద్రం వల్ల రైతులకు కలు గు ప్రయోజనాలు గురించి ఎమ్మెల్యే వివరించారు. రైతుల తమ సందేహాలను ఈ కేంద్రంలో నివృత్తి చేసుకోవచ్చని తహశీల్దార్ అలెగ్జాండర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, చలమారెడ్డి, వెంకట రామిరెడ్డి, సర్పంచులు దండు సావిత్రి, సంజీవ రాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, రామ్మోహన్, వాసు, నాగేష్, జగదీష్, చిన్నవెంకట నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ఆర్థిక సాయం అందచేసిన ఆలం నరసానాయుడు

నార్పల రూరల్, నవంబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సిద్దలాచర్ల పంచాయతీ కమ్మగొట్టాలలో నివాసం వుంటున్న కృష్ణమూర్తి కుమారుడు అప్ప నాయుడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడు తుండడంతో గ్రామ నాయకులు విషయాన్ని ద్విసభ్య కమిటీసభ్యుడు ఆలం నరసానాయుడు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన స్పందించి 15 వేల రూపాయలను సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం చాలా సంతోషంగా వుంద న్నారు. భవిష్యత్తులో కూడా కష్టాల్లో వున్న తెలుగుదేశం పార్టీ కుటుం బసభ్యులకు తమవంతుగా అండగా వుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, మదమంచి గంగానాయుడు, మారుతి ప్రకాష్ నాయుడు, రవి, మమతానాయుడు, టిడిపికార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందచేస్తున్న ఆలం నరసానాయుడు

పత్తిలో పంట కోత ప్రయోగాలు - ఏవో చిన్నమ్మ

శింగనమల, నవంబర్ 7 ప్రభాతవార్త

మండల పరిదిలోని తరిమెల గ్రామంలో పత్తి పంటలో పంట కోట ప్రయోగాలు నిర్వహించినట్లు ఏఓ చిన్నమ్మ పేర్కొన్నారు. గ్రామానికి చెందిన చిన్న వెంకటేషులు పొలంలో పంట కోత ప్రయోగాలు నిర్వహించామని, హిల్డ్-4.400 గ్రాములు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రిలియన్స్ ఇన్సురెన్స్ కంపెనీ వారు సిపిఓ, ఎన్ఎస్ఓ హరిగణేష్, ఏఈఓ అక్కమ్మ, ఎంపిఇఓ ఆదినారాయణ రైతులు పాల్గొన్నారు.

జొన్నల అక్రమ తరలింపు కేసులో తనిఖీ తీవ్రతరం చేయాలి

- బళ్లారి కేడీపీ సభలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు



బళ్లారి కేడీపీ సభలో ప్రసంగిస్తున్న జిల్లా మంత్రి బి.శ్రీరాములు

బళ్లారి, నవంబర్07, ప్రభాతవార్త ; మద్దతు ధర యోజన కింద ప్రభుత్వ చౌకడిపోల ద్వారా ప్రజలకు సరఫరా చేసేందుకు కొనుగోలు చేసిన గోదాముల్లో నిల్వ ఉంచిన జొన్నలను అక్రమంగా తరలించిన కేసులో నింది తుల్ని అరెస్టు చేసేందుకు దర్యాప్తును మరింత వేగవంతం చేయాలని, నెలరోజుల్లోగా చార్జ్‌షీట్ దాఖలు చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు జిల్లా అధికారి, జిల్లా ఎస్పీలకు సూచించారు. జెడ్పీ సభాభవనంలో సోమవారం జరిగిన జిల్లా పంచాయతీ రెండో త్రైమాసిక కేడీపీ సభకు అధ్యక్షత వహించి మంత్రి మాట్లాడారు. జిల్లాలో 2021-22 సంవత్సరపు మద్దతు ధర యోజన కింద కొనుగోలు చేసిన జొన్నలను ప్రభుత్వ చౌకడిపోలకు తరలించకుండా గోదాముల్లో నిల్వ ఉంచి అక్రమంగా తరలించిన ఘటనకు సంబంధించి నిందితులపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. బళ్లారి రూరల్, సిరుగుప్ప పోలీస్‌స్టేషన్‌లలో ఈ మేరకు కేసులు నమోదైనా నిందితుల్ని ఎందుకు అరెస్టు చేయలేదని అధికారులకు తెలిపిన మంత్రి, తక్షణమే వారిని అరెస్టు చేయాలని చెప్పారు. జిల్లా ఆరోగ్యశాఖ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డుల వితరణలో ఎందుకు జాప్యం చేస్తున్నదని డీహెచ్ఓ జనార్దన్‌ను సభలో ప్రశ్నించిన మంత్రి, జిల్లాలో ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీలో బళ్లారి జిల్లా 29వ స్థానంలో ఉండడం ఏమిటని, 5వ స్థానంలో ఉండేం దుకు గ్రామ పంచాయతీ స్థాయిలో సిబ్బంది ద్వారా కార్డుల వితరణ చేసేలా తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆస్పత్రులు, స్కూళ్లు, కాలేజీలు, గ్రామ-01 కేంద్రాల్లో లబ్ధిదారుల్ని ఎంపిక చేసి ఆ మేరకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల్ని పంపిణీ చేయాలని చెప్పారు. జిల్లాలో 140 గ్రామ- 01 కేంద్రాలు